# అభివృద్ధి ప్రదాతకు అండగా ఉందాం

- బీజేపీ సీనియర్ నాయకుడు, ప్రముఖ న్యాయవాది నల్లగుంట్ల అయోధ్య పిలుపు
- మంత్రి జగదీశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిక



సూర్యాపేట టౌన్ : బీజేపీ నాయకుడు అయోధ్యకు గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 26 : అమిత్‌షా పర్యటన వేళ సూర్యాపేటలో బీజేపీకి బిగ్ షాక్ తగిలింది. బీజేపీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర లీగల్ సెల్ సభ్యుడు, ప్రముఖ న్యాయవాది నల్లగుంట్ల అయోధ్య ఆ పార్టీని వీడి బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. 43వ వార్డులోని తన నివాసంలో పలువురు మహిళలతో కలిసి విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయను గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదర స్వాగతం పలికిన మంత్రి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అయోధ్య మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్‌లో చేరడం సొంత ఇంటికి వచ్చిన ఫీలింగ్ కలుగుతుందన్నారు. అభివృద్ధికి మద్దతుగా బీఆర్‌ఎస్‌లో చేరినట్లు చెప్పారు. సూర్యాపేట అభివృద్ధి ఘనత ముమ్మాటికీ మంత్రి జగదీశ్‌రెడ్డిదే అన్నారు. జగదీశ్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. జగదీశ్‌రెడ్డి గెలిస్తేనే మరింత అభివృద్ధజ సాధ్యమవుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం రోజుకు 18 గంటలు కష్టపడుతున్న జగదీశ్‌రెడ్డికి పార్టీలకతీతంగా అండగా నిలువాలని పిలుపునిచ్చారు.

### బొప్పారం నుంచి 20 మంది..

ఆత్మకూర్.ఎస్ : మండలంలోని బొప్పారం బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏలేటి భిక్షంరెడ్డితో పాటు 20 మంది నెమ్మికల్‌లో మంత్రి జగదీశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని నమ్మి వివిధ పార్టీలకు చెందిన నాయకులు స్వచ్ఛందంగా బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తూడి నర్సింహారావు, పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, మర్ల చంద్రారెడ్డి, బత్తుల రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌తోనే పేదలకు న్యాయం

- కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్
- వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిక



గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నడిగూడెం/కోదాడటౌన్, అక్టోబర్ 26 : బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే పేదలను న్యాయం జరుగుతుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నడిగూడెం మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గులాబీ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ప్రతి కార్యకర్త నిబద్ధత, క్రమశిక్షణతో పని చేసి బీఆర్‌ఎస్ భారీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, నాయకులు బడేటి చంద్రయ్య, అనంతుల ఆంజనేయులు, బోనగిరి ఉపేందర్ పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌తోనే పేదల సంక్షేమం

- దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్
- కాంగ్రెస్ పార్టీ నుంచి 50మంది బీఆర్‌ఎస్‌లో చేరిక

పెద్దఅడిశర్లపల్లి, అక్టోంబర్ 26 : మండలంలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ప్రచారం చేపడుతున్న గ్రామాల్లో పెద్దఎత్తున యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారు. గురువారం నంబాపురం, పెద్దగట్టులో 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే పేదల సంక్షేమం సాధ్యమని, మరోసారి సీఎం కేసీఆర్ అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వల్లపురెడ్డి, సర్పంచ్ నరేందర్‌నాయక్, కీరు, నర్యానాయక్, కొండల్ పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌దే విజయం



గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

- హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- పలు కాంగ్రెస్ కుటుంబాలు బీఆర్‌ఎస్‌లో చేరిక

హుజూర్‌నగర్/మేళ్లచెర్వు , అక్టోబర్ 26 : రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అత్యధిక స్థానాల్లో గెలుపొంది అధికారం కైవసం చేసుకోవడం ఖాయమని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం హుజూర్‌నగర్ మండలం అంజలిపురం నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన 9 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అలాగే మేళ్లచెర్వు మండల కేంద్రంలో పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమన్నారు. ప్రతిపక్ష నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. అన్ని వర్గాల సంక్షేమ కోసం పాటు పడే బీఆర్‌ఎస్ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో మొగిలి వీరయ్య, అంకాల సీతయ్య, ముసలి, వెంకన్న, హుస్సేన్, పుల్లయ్య, చందర్‌రావు, మల్లయ్య, నర్సింహారెడ్డి ఉన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, గోపినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.



కట్టంగూర్ : కాంగ్రెస్ పార్టీకి చెందిన యువతకు గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

# సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- వివిధ పార్టీల నుంచి పెద్దఎత్తున బీఆర్‌ఎస్‌లో చేరిక

కట్టంగూర్, అక్టోబర్ 26 : సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కట్టంగూర్, పందనపల్లి గ్రామాలకు చెందిన 150 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గురువారం నకిరేకల్, పందనపల్లిలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధిని కాంగ్రెస్ నాయకులు ఓర్వలేకపోతున్నారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్, బీజేపీలు కేసీఆర్‌పై విషం చిమ్ముతున్నాయన్నారు. చావునోట్లో తలపెట్టి కేసీఆర్ చేసిన ఆమరణ దీక్షతో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించి యూటర్న్ తీసుకోవడం వల్లే వందలాది మంది ఆత్మబలిదానాలు చేసుకున్నారన్నారు. అమలు చేయలేని హామీలతో తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేసేందుకు కాంగ్రెస్ సిద్ధమవుతుందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో మధు, కిరణ్, సతీశ్, మనోజ్, నవీన్, వెంకటేశ్, విజయ్, ఉదయ్, రాజు, సందీప్, శివ, ఉపేందర్, పవన్ శ్రీకాంత్, నాగరాజు, సురేశ్, రమేశ్, గద్దపాటి రమేశ్, మాజీ సర్పంచ్ చిలుముల ఈదయ్య, బట్టు యాదగిరి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తరాల బలరాములు, బీఆర్‌ఎస్ మండలా ధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండల్, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, ప్రధాన కార్యదర్శి వడ్డె సైదిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, మేకల రమేశ్, మాజీ ఉప సర్పంచ్ అంతటి శ్రీను పాల్గొన్నారు.

కేతేపల్లి : మండలంలోని బండపాలేనికి చెందిన 50 మంది వివిధ పార్టీల నుంచి ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో వంగూరి జగన్, సుధాకర్, జిల్లా లింగయ్య తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, రామాలయం చైర్మన్ మారం మీనారెడ్డి, నకిరేకంటి సందీప్, అనిల్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు కాలేరు నటరాజ్, యూత్ కాంగ్రెస్ నాయకుడు బుర్రి సతీశ్, కోట వెంకటేశ్, ఉపేందర్‌రెడ్డితోపాటు మరో 30 మంది నార్కట్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి సమంక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పోతరాజు సాయికుమార్, జాడ సంతోష్, ఎంపీటీసీ గొరిగె నర్సింహ, గోదాసు ప్రవీణ్, హాజీ పాల్గొన్నారు.

# ప్రజలే నాకు కొండంత బలం



బీజేపీ, ఎంఐఎం కౌన్సిలర్లకు గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, పక్కన మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి

- ఎప్పటి నుంచో వెళ్లాలనుకున్న వాళ్లే పార్టీని వీడారు
- నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
- ఇద్దరు కౌన్సిలర్లతోపాటు పలువురు బీఆర్‌ఎస్‌లో చేరిక

నల్లగొండ, అక్టోబర్ 26 : 2018లో నేను నల్లగొండ నుంచి గెలిచింది ప్రజల సహకారంతోనే నని, ప్రజలే నా నమ్మకం, వారే నాకు కొండంత బలమని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. బీజేపీకి చెందిన 35వ వార్డు కౌన్సిలర్ గుర్రం ధనలక్ష్మీవెంకన్న, ఎంఐఎంకు చెందిన 29వ వార్డు కౌన్సిలర్ కొమ్ము నాగలక్ష్మితోపాటు ఆమె సోదరుడు కొమ్ము శంకర్, మరో 100 మంది కార్యకర్తలు గురువారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేను నియోజకవర్గంలో మొదటి నుంచి ప్రజలనే నమ్ముకున్నానని, ఆ ప్రజలే నాకు అండగా నిలిచి విజయం చేకూర్చి పెడతారని పేర్కొన్నారు. కొంతమంది లీడర్లు నియోజకవర్గ అభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని పక్కనబెట్టి వారి స్వలాభం కోసం ఈ రోజు పార్టీ మారినట్లు తెలిపారు. డబ్బు కట్టలకు అమ్ముడుపోయిన వారిని ప్రజలు నమ్మరని, వారికి ప్రజాక్షేత్రంలో శిక్ష తప్పదని పేర్కొన్నారు. నాలుగేండ్లుగా కంటికి కనిపించకుండా పోయిన వ్యక్తి ఇచ్చే డబ్బు కోసం ఆశపడిన వారు మాత్రమే పార్టీ వీడారని, వారితో ఎన్నికల్లో ఎలాంటి ప్రభావం ఉండదని, ప్రజలు అధైర్యపడొద్దని తెలిపారు. నేను ప్రజలను నమ్ముకున్నానని, వారికి ఎట్టిపరిస్థితిలో మోసం చేయనని స్పష్టం చేశారు. నల్లగొండను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్న తనకు ప్రజల మద్దతు ఉండాలని కోరారు. ఇప్పటి వరకు బీఆర్‌ఎస్‌ను వీడిన వారు ఎప్పటి నుంచో వెళ్లాలనే ఆలోచనతోనే ఉన్నారని పేర్కొన్నారు. నేడు వివిధ పార్టీలకు చెందిన ఇద్దరు కౌన్సిలర్లు బీఆర్‌ఎస్‌లో చేరగా, త్వరలోనే మరో పది మంది కౌన్సిలర్లు చేరనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అభిమన్యు శ్రీనివాస్, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్, బీఆర్‌ఎస్ నేతలు దత్త గణేశ్, గుర్రం వెంకన్న, మారగోని గణేశ్, ఆలకుంట్ల మోహన్‌బాబు పాల్గొన్నారు.